

మదినేని వెంకటేశ్వరరావు

మా నాన్నగారేదో పనిమీద పట్నంపోతూ పంట పొలం ఒకసారి చూచి రమ్మని నాకు పురమాయించారు. పరేశెమ్మని బయలుదేరాను.

పొలం మావూరుకు సుమారుగా రెండుమైళ్ళకు పైగా వుంటుంది. నాకు నడవటం మొదటినుంచి అలవాటే కాబట్టి అర్ధగంటలో అతి సునాయాసంగా గమ్యస్థానం చేరుకున్నాను.

పొలంచూచుకొనేసరికి నాలోని రైతు హృదయం ఆనందంతో పొంగిపొరలింది. బడితెడు బడితెడు కంకులు. కంకుల నిండా వజ్రాల్లాంటి వడ్లు. ఇప్పుడిప్పుడే పాలు పోసుకుని గట్టిపడుతున్నాయి. ఏదో పక్షం రోజులు దేవుడు తిన్నగాచూస్తే ఎకరానికి పాతిక బస్తాలకు తక్కువరావు.

మలయమారుతం మెల్లమెల్లగా వీస్తోంది సస్యశ్రీ సంతసంతో నాట్యం చేస్తోంది. చేనిగట్టున సరిహద్దు పర్వేరాయి మీద చతికిల బడ్డాను.

పెద్దకాల్వలో రెండునావలు తెరచాపలెత్తుకొని ఆ పిల్లగాలి తోపుడికి మెల్లమెల్లగా సాగిపోతున్నాయి. బోదిలోనుంచి ఒక చిన్నచేప ఎగిరి గట్టుమీద పడి మళ్ళా అటూ ఇటూ కొట్టుకొని నీళ్ళలో పడి పోయింది. కన్నంలోంచి ఎండ్రకాయొకటి బయటకు తొంగిచూచి, నన్నుచూచినట్టుగా మళ్ళా లోనికి వెళ్ళిపోయింది. ఒక నత్త తన గుల్లమూతిని తెరచుకొని, మీసాలు ముందుకుచాచి కన్పించనంత మెల్లగా ముందుకు సాగుతోంది. మెల్లగా నేత్తో పైకి తీశాను. గుల్లలో వక్క ద్వారం మూసేసింది.

విప్పేందుకు ప్రయత్నించాను. కాని, లాభంలేక పోయింది. విసిరి చేలోకి గిరాటేసి చెయ్యి శుభ్రం చేసుకొని లేచి నిలబడ్డాను.

ఎదురుగా లచ్చి!!

ఆ నిర్మానుష్య ప్రదేశంలో ఒక్కసారిగా లచ్చిని ఒంటరిగాచూచి, ఆడపిల్లలా సిగ్గుతో కుంచించుకు పోయాను. నాకు తెలియకుండానే నా తల నవ వధువు శిరస్సులా వంగింది. హృదయం దడదడ లాడింది.

తూములో వగావికి నీళ్ళవేగంతో ప్రవహిస్తు న్నట్టుగా గలగలా నవ్వింది లచ్చి. వోరగా చూచాను. ఆ సమయంలో నేనే స్త్రీని. ఆమే పురుషుడు.

నెత్తి మీదున్న గడ్డితట్ట మెల్లగా దించి గట్టుమీదెట్టింది. కొడవలి పైన గుచ్చింది. నెత్తి మీది గుడ్డచుట్ట దులిపి క్రిందేసుకు కూర్చుంది.

"అబ్బాయిగోరూ......."

"................"

"ఏందుండి అది..... ఆడపిల్లకన్నా అన్యాయంగా సిగ్గడిపోతారు...."

"లక్ష్మి."

"నాపేరు లక్ష్మికాదు."

"మరి?"

"లచ్చి"

నాకు నవ్వొచ్చింది. అయితే లచ్చి ఎదుట నవ్వలేక పోయాను. పూర్వంగా గుంపులుగా పోతున్న తెల్ల కొంగలను చూస్తూవుండి పోయాను. కాని లచ్చి నవ్వుతోంది. ఎందుకు నవ్వుతోందో కూడా నాకు తెలియలేదు. అయోమయంగా ఆమె కళ్ళ ల్లోకి చూచాను.

"అబ్బాయిగోరూ... మీరలా ముఖం పెడితే నాకు మళ్ళా నవ్వొస్తోందండీ...." అంటూనే మరీ పగలబడి నవ్వింది లచ్చి. నేను క్షణకాలం నివ్వెర పోయాను. ఆపైన కాస్త తేరుకుని పేలవంగా నవ్వాను. నానవ్వు నాకే పేలవంగా కన్పించింది లచ్చిలా స్వచ్ఛంగా నేను నవ్వలేనేమో!

"సరేగానీండి. పిల్లిపెసరకాయలు తింటారా?"

వద్దని తల అడ్డంగా తిప్పాను.

"ఎందుకనేమిటి— తినకూడదా?"

"తినకూడదనే నియమమేమీ లేదనుకో. కాని నాకేమిటో తినాలని లేదు."

"ఐతే తినాలిసిందే. తింటం ఆరంభిత్తే అదే తినాలని పిస్తాది."

నేను కాదనలేక పోయాను. అలాగ అవునని అనలేదు. మౌనం అర్ధాంగీకారంగా భావించి తన వడిలోనుంచి గుప్పెడు కాయలుతీసి నాముందు పోసింది. వాటిలో పచ్చివి ఎండినవీ కూడా వున్నాయి. అంతక్రితం అలవాటేగనుక మెల్లగా మునిపళ్ళతో కొరికి తినసాగాను.

ఏమిటో ఆ బలహీనత! మొదటినుంచి ఆమె సమక్షంలో నా బలహీనత బయట పడుతూనే వుంది. అందుకాక్కారణం మాత్రం ఇతమిద్ధంగా చెప్పలేను. జీవితంలో వూహాకందని అనుభవాలుంటా యని నా కిప్పుడిప్పుడే అర్ధమవ్వుతోంది. నా బల హీనతే మమ్మల్ని సన్నిహితులుగా చేసిందేమోనన్న భావనకూడా నాకుంది. ఆమె నుంచి కూడా అలాంటి దేదో తత్వం నన్నాకట్టుకొనివుండాలి. అంతకు మించి మా పరిచయానికి కారణం వెదకడం వ్యర్థం.

"అబ్బాయిగోరూ..."

"ఏమిటి లచ్చి.."

"ఏందో ఆలోచిత్తున్నట్టున్నారే!"

"అవును లచ్చీ నిన్నుగురించే ఆలోచిస్తున్నా."

లచ్చి కళ్ళు పెద్దవిచేసి క్షణకాలం ఆశ్చర్యంగా చూచింది నావైపు. మళ్ళా అప్పుడే గలగలా నవ్వేసి లేచి నిలబడింది. గడ్డి తట్టలో దాచిన దోసకాయొకటి పైకితీసి; కోసి సగం నాకందించింది. నేను మౌనంగా అందుకొని నమలటం ప్రారంభించాను. తినాలని లేకున్నా ఆమె ఇచ్చింది గనుక తింటున్నాను. అదే ఆమె సమక్షంలో నేను ప్రదర్శించే బలహీనత!

నీడలు తూర్పువైపుకు పరిగెడుతున్నాయి. ఆకాశంలో ఒక మేఘశకలం అల్లల్లాడింది. గడ్డిపువ్వులు గాలికి తలలూపు తున్నాయి. తెల్లకొంగలు తమాషాలు చెప్పుకుంటూ జట్లుజట్లుగా ప్రయాణం చేస్తున్నాయి.

"ఇకెళదా మొత్తారండి..."

"పద" అన్నాను మెల్లగా ఆలోచనలనుంచి తేరుకొని. నెత్తిమీద గడ్డి తట్ట పెట్టుకుని నిమ్మదిగా నడచిపోతోంది లచ్చి. వెనుక నడుస్తూ ఆమె వైపు పరికించి చూచాను. లచ్చి నిజంగా లక్ష్మి. నెమలిలా వయ్యారంగా నడుస్తోంది. కొండమీదికి వేసిన రోడ్డులా సుదులు తిరిగి తగిన ఎత్తు పల్లాలతో ఆకర్షణీయంగా వుంది ఆమె శరీరం. సిగలో తురిమిన ముద్దబంతిపూలు చంద్రకాంత శిలల్లా మెరుస్తున్నాయి.

ఉన్నట్టుండి వెనుతిరిగి "అబ్బాయిగోరూ" అంది లచ్చి తన సహజ స్వరంతో—

ఏమిటని కండ్లతోనే ప్రశ్నించాను.

"మీరెన్ని కలాసులండి చదివింది."

"స్కూలుఫైనలు పరీక్షలు మొన్ననేగా రాశాను—"

"ఇస్కూలుఫైనలంటే ఎన్ని కలాసులండీ."

ఆమె అమాయక హృదయాన్ని చూస్తే ఒక విధమైన ఆప్యాయత, నవ్వు రెండూ కలిగాయి.

"ఎన్ని కలాసులండీ.." తిరిగి ప్రశ్నించింది లచ్చి.

"పదకొండు."

"అబ్బో! అయితే మనూరు చదువై పోయిందన్న మాట...!"

"పాసైతే— అన్నమాటే.."

"అయితే పేటకెళ్ళి పెద్దబళ్ళో జేరతారా?"

"చేరాలనే అనుకొంటున్నా."

"అంత చదివేం చేత్తార్రా.... అని"

"ఇప్పట్లో చదవటాన్ని గురించే ఆలోచన. ఏమిచేసేదీ ఆపైన మాట."

ఆమె ఆపైన సంభాషణ పొడిగించలేదు. ఆమె హృదయంలో ఎలాంటి భావనలు మొలకెత్తుతున్నాయో చదివేందుకు ముఖం కన్పించటంలేదు. ఇంతలో వూరు దగ్గరపడటంతో నేను క్రమేణా వెనక్కు తగ్గాను. ఆమె వెనుతిరిగి చూడకుండా వెళ్ళిపోయింది.

* * *

నేను స్కూలుఫైనలు పాసయి వుయ్యూరులో పాలిటెక్నిక్‌లో చేరాను. ఆపైన మళ్ళా పదినెలల వరకు మా గ్రామం పోనేలేదు. ఒకటి రెండు పర్యాయాలు నాన్నగారే వచ్చి నన్ను చూచి వెళ్ళిపోయారు.

మండు టెండలు. భూదేవి వెయ్యి నాల్కలతో వర్షబిందువును చవి చూచేందుకు ఆరాటపడుతోంది. సాయంత్రం ఐదు గంటలయితేగాని సముద్రంమీది చల్లగాలి భూమిపైకి ప్రాకటం లేదు.

అప్పటికి మా గ్రామంచేరి పదిహేను రోజులౌతుంది. అందరితోనూ నోరువిప్పి అధికంగా మాట్లాడే అలవాటు నాకేనాడూ లేదుగనుక పుట్టిన గ్రామంలోనైనా కాలక్షేపానికి నాకు పుస్తకాలే శరణ్యమయ్యాయి. మధ్యాహ్నమప్పుడు కాసేపు చదువుకోవడం, కాసేపు పండుకొని నిద్రపోవడం, మరి కాసేపు తమ్ముళ్ళతోనూ, చెల్లాయిలతోనూ ఆడుకోవడం. ఆపైన ఐదు కావటంతోనే నూతిలోంచి బొక్కెనతో చన్నీళ్ళు తోడి పోసుకుని అలా కాలువ గట్టంట షికారు బయలుదేరడం నా నిత్య కృత్యాలయిపోయాయి.

అన్ని రోజులైనా లచ్చి కన్పించక పోవటం నాకు ఏమిటో వెలితిగా వుంది. ఆవిడను గురించి తెలుసుకోవాలని కుతూహలంగానూ వుంది. కాని అలాంటిదేదైనా తెలుసుకోవాలంటే అయాచితంగా జరగాలి సిందేగాని మరొకర్ని అడిగి తెలుసుకొనే ధైర్యం లేదు నాకు. ఈ విషయాల్లో నేను చాలా పిరికివాణ్ణనే చెప్పుకోవాలి. నేనసలు స్వతహాగా పట్టి పిరికివాణ్ణని నా చుట్టూ చాలామంది చెప్పుకు నవ్వుకునే వాళ్ళు. కాని అదేమి చిత్రమో గాని వాళ్ళలా చెప్పుకున్నందుకు నాకెలాంటి సిగ్గుగాని, బాధగాని కలిగేవి కావు. పైపెచ్చు అది నాలోని ప్రత్యేకతగా భావించి మురిసిపొయ్యే వాడిని.

నా వయసువారూ, నాకన్నా పెద్దవారు కూడా చాలామంది అలగాజనం అమ్మాయిల వెంటపడి వేళాకోళా లాడుతూండేవారు. ఆ అమ్మాయిలు కూడా వాళ్ళను కవ్వించి, నవ్వించి, ఆడించి, అలరించి ఒక తట్టెడు గడ్డో, ఒక కుంచెడు గింజలయ్యో వాటెడు వరిపోనో సంపాదించి ఇంటిదారి పట్టేవారు. కాని ఒక్క లచ్చితో మినహాయించి నేనెవ్వరితోనూ మాట్లాడి ఎరుగను. ఆ మాట్లాడటం కూడా లచ్చి ప్రయత్నమేగాని నా ప్రమేయం వల్లకాదు.

ఏవేవో విషయాలు ఆలోచిస్తూ కాలవగట్టంట పడి మెల్లగా నడుస్తున్నాను. సంతకుపోయే ఎడ్ల మెడల్లో గంటలు గణగణ మ్రోగుతున్నాయి. దూరంగా ఆలమందలో ఆబోతుల రంకె అస్పష్టంగా విన్పిస్తోంది.

కాలవగట్టుదిగి పొలాల్లో కాలిబాటన నడక సాగించాను. వృక్షాలనీడలు వుండుండి రాక్షసుల్లా పెరిగిపోతున్నాయి. ఎక్కడినుంచో మందపవనం మొగలిపువ్వు సౌరభాన్ని మోసుకొస్తోంది. గొర్రెలమందంతా గుంపుగా ముందుకు పోతుంటే నడువలేని తన బిడ్డకోసం నిలబడిపోయింది తల్లిమేక. గొడ్లను ఇళ్ళకు మళ్ళించి దున్నపోతు మీద స్వారి చేస్తూ కూనిరాగాలు తీస్తున్నాడొక కుర్రాడు.

వెనుదిరిగి మెల్లగా అడుగు వేస్తున్నాను. నేరేడు చెట్టు కొమ్మమీద పిట్ట తియ్యగా పాడుకొంటోంది. "జండాపై కపిరాజా..." అన్న పద్యాన్ని సాగదీసి— సాగదీసి రాగాలాపన చేస్తున్నాడెవరో యువకుడు. గట్టిగా ఈలవేస్తూ రఘురామయ్య పక్కలో అందుకొన్నాడు మరొకడు. చెట్ల గుబురుల్లో చేతి సవ్వడి చేస్తోంది గాలి.

"అబ్బాయిగోరూ— మీరా.!!"

ఉలిక్కిపడి తలెత్తి చూచాను. సన్నగా నవ్వుతోంది లచ్చి. మనిషి కాస్త ఒంకినట్లున్నా అవయవాల బిగుతు ఇనుమడించినట్లుంది. సిగలో మొగలి రేకులు తురిమింది. చీర బిగించికట్టి గోచిపెట్టింది. పైటకొంగు మెడచుట్టూ తిప్పి బొడ్డులో దోపుకుంది. నెత్తిమీద రెండు ఉప్పరి తట్టలు వాటిమీద పార వున్నాయి. చెమటకు తడిసిన కుంకుమబొట్టు ఫాలభాగాన్ని ప్రజ్వరిల్ల జేస్తోంది.

ఆశ్చర్యంతోనూ ఆనందంతోనూ తదేకంగా చూస్తూండి పోయాన్నేను.

"అదేంటండీ! అలా రెప్పేయకుండా చూత్తుండారూ...!"

సిగ్గుపడి తల ప్రక్కకు తిప్పాను. నా ఇద్దరివంకా ఎగాదిగా చూస్తున్నాడు మరో వ్యక్తి. హృదయము జల్లుమంది. సిగ్గు మంచుముక్కలా శరీరాన్ని ముంచెత్తింది.

"మా మావేనండీ...." అంది లచ్చి.

"దండాలు బాబుగోరూ. తమరెవరా అని ఆశ్చర్యపోయి చూత్తుండా! తమరు దేముడయ్యగోరి అబ్బాయిగోరు కాదూ...!"

"బలేమావా! చూచిండ్రా— మామామ కెంత గురుతో!!"

"చాల్లేవే పిల్లా. ఈ గడ్డమీద పుట్టినోళ్ళనే గురుతట్ట లేనను కున్నావా..!"

"చాల్చాల్లే వూరుకో! అయిదేళ్ళగ్గురుతొచ్చావా నేను."

"ఓ యబ్బో! ఇంకా పోలేదన్న మాట కోపం. చూసుకోపిల్లా— చెబుతుండాను. ఈపాటి విన్నాదిలి సణముంటే చచ్చినంతొట్టు.."

"అవునుమరి! పోవాలనేగా సిపాయిల్లో చేరావు! ఇంకా ఒట్టెందు కేంటి, ఒట్టు..."

"ఈసారి నువ్వే చూత్తావుగా! మాటంటే మాటే. విన్నాదిలి సిపాయిల్లో చేరనుగండా చావను గూడా చావను..."

"సంపాయించావులే మా దొడ్డా తెలివి. చావు సెప్పొస్తుందను కున్నావేంటి! ఇలా ఎగరేసి అలా మింగేస్తుంది..."

"అయితే మాత్రమేం నువ్వుండావుగా! సావిత్రమ్మగోర్లాగా యముడంట పడి నన్ను బతికించుకోలేవూ......!"

"ఆఁ! బతికించుకోకేం. లేకుంటే నన్నుబాదేందుకెవరుంటారు మరి!"

"చూసుకోలచ్చా! నస్తే నీవంటిమీదింక వెయ్యేయ్యనంటే యెయ్యను......"

"వెయ్యేయ్యాలనే ఏముందిలే. క్రరేత్తై చాలదేంటి!"

"అమ్మతోడులచ్చా! నువ్వు నాదేవతవు.."

లచ్చికళ్ళు ఆనందంగా మెరిశాయి. తృప్తితో తూలిపోతోంది. త్వరత్వరగా అడుగువేస్తోంది. భుజాన గడ్డపలుగు దానికి తగిలించిన తాబేటికాయతో వెనుక నడిచాడుమావ. తూనీగల్లా గాల్లో తేలిపోతున్నారు వాళ్ళు.

నేను మెల్లగా తప్పటడుగులు వేస్తున్నాను. మావ దేవతనగానే లచ్చి కళ్ళలో ఎన్ని మెరుపులు మెరిశాయో! ఎంతటి అల్పసంతోషి లచ్చి!!

మామ లచ్చికి తగ్గవాడుగా కన్పించలేదు నాకు. లచ్చికి అతని వల్ల కష్టంలేగాని, సుఖం శూన్యం అని పించింది. నాకు. అతని మాటల్లో కల్మషత్వం ఉండనలేము గాని, హృదయ దౌర్బల్యం మాత్రం ప్రస్ఫుటంగా కన్పిస్తోంది.

నిశి మెల్లగా అలము కొంటోంది. చంద్రుడు రోహిణి కోసం తపించి కృశించాడు. నక్షత్రాలు లచ్చి కళ్లల్లోని సోయగాన్ని ఎరువు తెచ్చుకొని మిలమిల్లాడు తున్నాయి. ఇంటికి చేరేసరికి చెల్లాయి అరుగుమీద గూట్లో దీపమెడుతోంది.

* * *

ఆరోజు వంతెనకు దిగువగా వున్న సర్విచెట్లలో కూర్చున్నాను. చేతులో నవలుందిగాని పేజీలు తిరగటంలేదు. ఏమిటేమిటో ఆలోచిస్తూ కూర్చున్నాను.

ఎక్కడినుంచో అకస్మాత్తుగా ప్రత్యక్షమైంది లచ్చి. చేతిలో తాటాకు మట్టతో చేసిన దోనె వుంది. నవ్వుతూ వచ్చి నాకెదురుగా కూర్చుంది లచ్చి.

"ఇరవైనాలుగ్గంటలూ ఏంటుండే ఆలోచించేది!" నవ్వి వూరుకున్నానేను.

"పట్నంనుంచి నాకేం పట్కొచ్చారు....?"

"ఏంతెస్తే నీకిష్టమో నాకెలా తెలుస్తుంది మరి"

"పోనీ మీకు నచ్చిందే తేవచ్చుగా—"

"సరైతే ఈసారి తప్పకుండా తెస్తాగా—"

లచ్చి కిలకిలానవ్వింది. నేను సన్నగా శృతికలిపాను.

"పోనిలెండిగాని ముంది ముంజెలు తినండబ్బాయిగోరూ—"

"నాకోసం తెచ్చావన్న మాట ...."

"మీకోసం కాక నాకోసం ఇక్కడికి తెచ్చుకుంటాననుకున్నారేంది......"

"పోనీగానీ లచ్చి నేనంటే నీకెందుకింత ప్రేమ!"

"పేమెందుండీ! పేమ—! ఆ పేమాగీమా నాకేవి తెల్దండి! మిమ్మల్ని చూత్తె నాకెందుకోగానిండీ జాలేత్తాది. మీరీకాలపు అబ్బాయిలంద రంటోరు కాదండీ. అదుగో..... ఏందండీ....అలా సిగ్గడిపోతారు....!!"

లచ్చి ఒక్కొక్క ముంజీ బుంగలోంచి తీసి శుభ్రంగా పేడువలిచి నాకందిస్తోంది. నేనుమారు మ్మాట్లాడకుండా తింటూ కుర్చున్నాను. నన్ను చూస్తె లచ్చికి జాలేత్తోందట—!

"అబ్బాయిగోరూ మరిమాకు వప్పన్న మెప్పుడండీ....."

"నువ్వు చెప్పకుండా మావను తెచ్చుకోలా— అలాగే నేనుకూడా ఎవరికీ తెలియకుండా నీలాంటమ్మాయిని ఒకదాన్ని తెచ్చుకుంటా......."

"అయితే అబ్బాయిగోరూ— మీక్కూడా మావావ నచ్చలేదన్నమాట.....?"

"నాక్కూడా అంటే ఇంకెవరికి నచ్చలేదట?"

"ఎవరికేందండీ! ఒక్కరికన్నా అనండి సరిపోతాది.."

"నిజం"!

"ఏంటండలా ఆశ్చర్యపోతుండారు. ఈ వూరోళ్ళందరికీ మామావను చూత్తే ఎందుకో అంత మంట—"

"కారణం—!"

# లచ్చి

"మామావ నీతిలేనోడంట. తాగుబోతంట! పెళ్ళాంమీద చేయిచేసుకుంటాడంట.!"

"అయితే లచ్చా మీమామ నిన్ను కొడతాడన్నమాట—!"

"ఏంటుండే! మీరుకూడా అలాగంటారు. అసలీ వూళ్లో పెళ్లాన్ని కొట్టని మొగాడెవడంట?"

నాకేమనాలో తెలియలేదు. అంతరాంతరాల్లో యోచించి చూస్తే లచ్చిమాటలో నిజంలేకపోలేదని పిస్తోంది. పల్లె జీవితంలో భార్యను హింసించటం భర్త మగతనానికి నిదర్శనంగా భావించిన రోజులు కూడా లేకపోలేదు.

"అబ్బాయిగోరూ....! మామతాగుతాడు. ఆమైకంలో నన్ను కొట్టటమూ నిజమే. ఈరెండూ వూరోళ్ళందరికీ తెలుసు. నాకూ తెలుసు. కాని అబ్బాయిగోరు—నాకు తెలిసింది, వాళ్ళకు తెలియంది మరోకటుంది. అదే.....నేనంటే మావకున్న పేమ. తాగనప్పుడు మామ నన్ను మాలచ్చిమిలాచూసుకుంటాడు. గుండెల్లో దాచుకుంటాడు. ఒల్లు తెలియక నన్నుకొట్టినందుకు ఆతరువాత మామెంత కుమిలిపోతాడో నాకు తప్ప ఎవరికీ తెలుసుండీ!" లచ్చిచెప్పుకు పోతోంది. ఆమాటల్లో ఉద్వేగముంది. నిండుతనముంది. ఆమె చెప్పే ప్రతిమాటాహృదయపూర్వకంగా చెబుతోంది.

"మామకూడా మనిషేగదుండీ! సిపాయిగా చేసాడుమామ. అప్పుడే అలవాటైంది తాగటం. తాగితేమాత్రం మనస్వాధీనంలో వుండడండి. తాగినోళ్ళంతా అంతే గదుండీ...."

"పోనీ తాగటం మానిపించలేక పోయావా.." అన్నాను నేను.

"అదెలాగుండీ.... తాగటం మరిగాక మానటం మాటలా ! అలాచేసినోర్ని ఒక్కర్ని చూపండి. నా మామను తాగొద్దని ఎలా బలవంతపెట్టేదుండీ."

"......................"

"ఇంకపోతే నీతంట.. నీతి...ఏందుండీ నితంటే. రామ—రామ అంటూ ప్రొద్దున్నే కాలవలో మునుగుతారు చూడండి— రామచంద్రయ్యగారు......వారి గట్నునిండా గడ్డంచుకొని, వెంకట్రావుగారి చేలో వరికోసుకొచ్చి గొడ్ల కేసుకున్నారు. ఇదే నంటుండీ నీతంటే.....!! ఎంకట్రావుగోరు నోట్లోనాలుకలేని మారాజు గనక సరిపోయింది. అదే నాలాంటి మనిషయితేనా వీధి కీడ్చాల్సిన పని గాదూ...."

"అయితే లచ్చి నువ్వంత గడుసుదానివన్నమాట"

"ఇందులో గడుసుతనమేముందండీ—! మీకు తెలియదబ్బాయిగోరు.... నోరుంటేనేగాని తల కాయదు. నానోటికి జడిసే కాకుంటే ఎందరు నావెంట పడక పోయేరు....."

"...................."

"పోయొత్తానబ్బాయిగోరూ....." అంటూ లచ్చి వెళ్ళిపోయింది. ఆమె వెళ్లే వైపే చూస్తూ కూర్చుండి పోయాను. కనుచీకటి పడుతోంది.పక్షులు కలకలారావాలతో గూళ్ళు జేరుకుంటున్నాయి. లేచి నిలబడ్డాను. అడుగులు పడుతున్నాయి. లచ్చిని గురించిన ఆలోచనలతో మెదడు వేడెక్కింది. మధ్య మధ్య మలయమారుతం అలలు అలలుగా శరీరానికి సోకి సేదదీరుస్తున్నది...

* * *

తిరిగి కాలేజీలు తెరవటంతో నేను వుయ్యూరు వెళ్ళిపోయి చదువుతో పడ్డాను. రోజులు నిర్విఘ్నంగా దొర్లిపోతున్నాయి.. ఈమధ్య మా తాత గారికి నుస్తీగా ఉంటే చూచొచ్చేందుకు మా వూరుకూడా ఒకసారి వెళ్ళొచ్చాను. కానినేనక్కడున్నది రెండురోజులేకావటాన ఆవ్యవధిలో లచ్చిని చూడలేకపోయాను. అయినా నేను హడావుడిగా వెళ్లటంతో లోగడ వాగ్దానం చేసిన ప్రకారం లచ్చికి రంగురంగుల గాజులు, రిబ్బన్లు లాంటి వేమీకొనలేదు. ఆవిడ కన్పించిందంటే ఆచిలిపి కళ్ళతో ఆ విషయం అడక్కపోదు. నామనసు చివుక్కుమనకాపోదు. అందుకే ఆరెండురోజులూ బయటకూ డా పోకుండా ఇంట్లోనే గడిపి తిరిగొచ్చేశాను. కాని లచ్చిని చూడాలన్న వుత్కంఠ నాలోలేకపోలేదు.

ఆరోజుతో అర్ధసంవత్సరం పరీక్షలు అయిపోయినై. ఆఖరు పరీక్ష పూర్తి జేసుకుని గదికి వెళుతున్నాను. రేపు సాయంత్రం ప్రయాణమయ్యి బెజవాడ వెళ్ళి, అక్కడొక అరడజను సినిమాలన్నా చూచుకొని ఆపైన మావూరెళ్ళాలని యోచిస్తున్నాను. బెజవాడలో మాకు బంధువులున్నారు.అంచేత రెండురోజులపాటు తిండికీ వసతికీ లోటుండదు, అసలు వాళ్ళు కన్పించి నప్పుడల్లా తరచు వచ్చి వెళ్లమని చెబుతారుగాని నేనేవెళ్ళను. లచ్చికి ఇవ్వాలనుకున్న బహుమతులు కూడా బెజవాడలోనే కొనేందుకు నిశ్చయించుకున్నాను.

నేనిలా ఆలోచిస్తూ పోతుంటే ప్రక్కన పోతున్న పెద్దమనిషి తట్టి పిలిచాడు. అయోమయంగా చూచాను ఆయన కండ్లలోకి.

"మిమ్మల్నెవరో ఆడకూతురు పిలుస్తున్నదండీ"- అన్నాడా పెద్దమనిషి. ఆశ్చర్యంతో వెనుతిరిగి చూశాను.

లచ్చి—!!!

నిజంగాలచ్చే! ఇక్కడికెందుకొచ్చినట్లో!!

అయినా ఎందుకైనా మంచిదని తేరిపార జూచాను.

అవును లచ్చే! నిజంగాలచ్చే! తనదగ్గరకు రమ్మన్నట్లు చేయాడిస్తోంది.

మెల్లగా వెనుదిరిగి వెళ్లాను . అప్పుడే బస్సులోంచి దిగిన లచ్చి సన్నగా నవ్వుతోంది. ప్రక్కనే చిన్న ట్రంకుపెట్టె, దానిమీద గోనెసంచినిండా ఏవేవో సామానులూ వున్నాయి. నాగొంతు మూగపోయింది. మనస్సులో ఉత్సుకత, గొంతులో ఆశ్చర్యంగజిబిజి చేస్తున్నాయి.

"అబ్బాయిగోరూ—బాగున్నారా—"అంది నవ్వుగా నవ్వుతూ. నేను సమాధానంగా చిరునవ్వు నవ్వుకున్నాను. లచ్చి గోముగా చూచింది,

"అసలు సంగతేమిటి లచ్చీ?" అన్నాను ఎలాగో గొంతుపెగుల్చుకుని.

"సంగతులున్నాయి గానుండీ....మీగదెక్కడండీ"

"ఇంకాస్త ముందుకు పోతే ఆకన్పించే బాంకు ప్రక్కసందులో వుంది నాగది. ఇంతకీ ఏమిటసలు సంగతి!"

"అయితేపదండి. ముందుసామాన్లు మీగదిలో

**వీడేసి అప్పైనే మామగారింటికి పోదాం..."**

ఇంక మాట్లాడకుండా ఒక కుర్రాణ్ణి పిలిచి సామాన్ల బస్తా నెత్తిమీదెట్టించాను. పెట్టె లచ్చి చేతో పట్టుకుంది.

ఇదిలో సామాన్లు పెట్టె లచ్చినేనూ మళ్ళీ రోడ్డుకు వచ్చాం. అందరూ నావే పిచూస్తున్నట్లు భావించుకుని సిగ్గుతో కుంచించుకుపోయాను. వడిబజారులో ఒక ఆడదాని వెంట పోవటమంటే నాకేమిటో బెరుగ్గానూ భయంగానూ వుంది. అయినా తప్పదు.. అసలు విషయమేమిటో నాకింకా బోధపడలేదు.

**"అబ్బాయిగారూ. మీకుతెలుసా?"** అందిలచ్చి.

నాకేమీ తెలియ నట్లు అయోమయంగా ఆమెకళ్ళలోకి చూశాను.

"మామావ సుబ్బిపిటాకుర్ని లేవదీసుకొచ్చే సాడీపూరు."

"ఆ ! "అన్నాన్నేనప్రయత్నంగా.

"అవునండీ! నిజమే! లప్పుడే మూడువెళ్ళాయి పోయింది. ఈ బాగోతం అంతకు ముందెన్నిరోజు లుగా జరుగుతోందో నాకిటే తెలుస్తోంది. అయినా మీరే చెప్పండబ్బాయిగారూ.......వాళ్ళిద్దరికీ మన స్సులు కలిస్తే నాకు చెప్పొచ్చుగా! దొంగల్లా పారి పోయి రావటం దేనికండి!"

నావీపుమీద ఎవరో గట్టిగా చరిచినట్లయింది. లచ్చి కళ్ళలోకి సూటిగా చూడలేక ప్రక్కగా చూశాను. లచ్చి పిచ్చిదా మనిషా అన్నసందేహం కలిగింది. బీదవల్లెటూరి పడుచులో ఇంతటి సంస్కార ముంటుందని నేను కలలోకూడా ఆశించ లేదు. మొదటినుంచీ లచ్చిగో ఏదో ఆకర్షణ నన్ను ఆకట్టుకొంటోంది ఆ ఆకర్షణ స్వరూప మేమిటో స్వభావమేమిటో నాకు నిజంగా తెలియదు. ఆ ఆడవి పుష్పంలో అంతటి సౌరభ్యం వుందని తెలుసు కొన్న ఆక్షణం నిజంగా నాజీవితంలో ఒకమధుర క్షణం. యుగయుగాల అనుభవం ఒక్కసారిగా రూపందాల్చి ప్రత్యక్షమైనట్లనిపించింది.

సుగర్ ఫ్యాక్టరీలో పదకొండు గంటలు గంగుమోత్తే టట్టు కూస్తోంది. పన్నెండు నూరేసమయం. ఒకమహాప్రవాహంలా సైకిళ్ళు ముందుకు కదులుతున్నాయి. రోడ్డు ప్రక్కగా మెల్లగా అడు గులు వేస్తున్నాను. ఒకలాగే మనస్సెల్లి దగానుకు పోతోంది.

"మామావు పంచదారమిల్లులో పనిచేస్తున్నా డుటండీ! మొన్నీమధ్యనెప్పుడో సుబ్బరాజు గారికి కనిపించాడంట. అందుకే పెట్టె బేడా సర్దుకొచ్చే సేనుండీ......" అంది లచ్చి.

"కాని లచ్చి...మీమామ నిన్ను చేరదీయక పోతేనో.....?"

"ఎందుకు పతదియ్యడండీ! మామామెంత మంచోడో మీకింకా తెలియదుండీ.."!

నేను తెల్లబోయాను. ఎంత ప్రయత్నించినా లచ్చిని నేను సరిగ్గా అర్థం చేసుకోలేకుండా వున్నాను. తనకు తెలియకుండా మరో స్త్రీతో లేచిపోయిన ఆమె భర్త తనను తప్పక ఆదరిస్తాడని ఆమె కెంత విశ్వాసం!

మెల్లగా అడుగులు వేస్తున్నాం. వంతెనదాటి నాలుగడుగులు వేశామో లేదో లచ్చి మొగుడు హడా వుడిగా వచ్చి ఆమెభుజాలు పట్టుకొని ఆనందంతో

**పూలపేకొడు. నా అంచనా తప్పిపోవటంతో నేను మరోసారి గతుక్కుమన్నాను.**

అది తెచ్చిపెట్టుకున్న సంతోషం కాదుకదా— అన్న అనుమానం కలిగి కొన్ని క్షణాలతన్ని పరి శీలనగా చూశాను. కాని అలాటి సందేహానికి ఎలాటి ఆధారమూ కన్పించలేదు నాకు. అంతటి అమాయ కుల్లో ,అలాంటి విచిత్ర ప్రవృత్తులెలా దాగి వున్నాయో నాకినాటికీ అర్థం కాలేదు.

"ఏంబాబుగారూ — కులాసాగా వున్నారా?" అన్నాడు లచ్చి మొగుడు.

"ఆ .." అన్నాను ముక్తసరిగా.

"అమ్మాయిగోరొ 'స్తేగాని అబ్బాయిగోరింకా కులాసాగా వుండరు. "అని కిలకిలా నవ్వింది లచ్చి. పూర్ణిమ జ్యోత్స్నలా స్వచ్ఛంగా వుంది ఆ నవ్వు.

"బాబుగారూ....మీక్కూడా లచ్చిలాంటిభార్య దొరకాలండీ. ఒకాల మీరు దేశాలట్టిపోయినా వెదికి పట్టుకోవద్దూ....!" పెద్దగా నవ్వాడు. అతని నవ్వు వియర్‌లో దూకుతున్న నీళ్ళమోతతో కలిసిపోయింది.

అతను యాకమూరులో వుంటున్నాట. సామాన్లకోసం రేపొస్తామని చెప్పివాళ్ళు వెళ్ళి పోయారు. నేను మెల్లగా వెనుదిరిగి నడవ సాగాను.

* * *

అన్నట్టుగానే ఆమర్నాడు వాళ్ళిద్దరూ వచ్చి సామాన్లు తీసుకుపోయారు. నేనుకూడా శెలవలు గనుక మావూరు ఆమరునాడే వెళ్ళిపోయాను. మళ్ళా రెండునెలల్గాని నేను వుయ్యూరు తిరిగి రాలేదు. లచ్చివాళ్ల క్షేమసమాచారాలు తెలుసుకో వాలని వున్నా వీలుచిక్కలేదు. వాళ్ళిల్లు యేక మూరులో ఎక్కడో తెలియదు. అంచేత రోజుల లాగే దొర్లి పోతున్నాయి.

ఆరోజు ఆదివారం. మాస్నేహితుడు ఆంజ నేయులు యేకమూరులో ప్రత్యేకంగా ఒకపోర్షను అద్దెకు తీసుకుని వుంటున్నాడు. వాళ్ళమ్మమ్మ అతనితోనే వుంటూ వంటచేసి పెడుతోంది. ఇప్ప టికి రెండుమూడు వారాలుగా వాళ్ళింటికి పోవా లను కోవటం, ఆసమయానికి మళ్ళా ఏదో పని పెట్టుకుని మానివేయటం జరుగుతోంది.

**ఆరోజు తప్పనిసరిగా బయలు దేరా:** సాయంత్రం ఐదుగంటలవుతుంది. ఏమేమోఆలో చిస్తూ నడుస్తున్నాను. ఆంజనేయులు సమయా నికి ఏదో డిటెక్టివ్ నవల దీక్షగా చదువుతూ ఇంటిదగ్గరే వున్నాడు. వాళ్ళమ్మమ్మ నన్నుచూచి 'బాగున్నావా'? అని పలకరించింది. ఇద్దరూ ఆ రాత్రి భోజనం చేసి వెళ్ళమని బలవంతంచేశారు. సరే లెమ్మని వుండిపోయాను.

ఆంజనేయులూ నేనూ కూర్చుని 'కబుర్లు చెప్పుకుంటూ భోంచేస్తున్నాము. మామ్మగారు వడ్డిస్తున్నారు. ఇంతలో ఎవరో బయటనుంచి "అమ్మగారూ"— అనిపిలిచారు. ఆగొంతునాకుచిర పరిచితమైనది. అంటే మరెవరో కాదు లచ్చి గొంతై వుండాలి. మామ్మగారు లేచివెళ్ళారు.

అంతవరకూ జరుగుతున్న కబుర్లు ఆగిపో యాయి. నిశ్శబ్దం ఆవరించింది. నాఆలోచనలన్నీ లచ్చి మీదికి మళ్ళాయి. మెల్లగా ముద్దలు మింగుతున్నాను.

మామ్మగారు తిరిగొచ్చారు. లచ్చి వెళ్ళిపోయి నట్టుంది. నామనస్సు చివుక్కుమంది. విషయ మేమిటో తెలుసుకోవాలని ఎంత కుతూహలంగా వున్నా నోరు పెగల్లేదు. అవిశ్వబ్దాన్ని భగ్నం చేస్తూ ఆంజనేయులే విషయాన్ని కదిపాడు.

"ఇప్పుడొచ్చింది లచ్చికదూ..?"


"అవ్వరా— దాని వెర్రి కి కడుపుకదూ! నొప్పి తోనున్నానుగుంటు. పిదెలాగయ్యాలని నన్ను సలహా అడిగేందుకొచ్చింది. "

"లచ్చెవరేం!" అన్నాన్నేను ఏమీ ఎరగనట్టు.

"ఏదో పూరుని నెప్పింది నాయనా వాళ్ళాయన కిక్కడ పంచదార మిల్లులో వుద్యోగమంట.అప్పు డప్పుడు నేను చేసుకోలేని కాస్త ఆపనీ ఈపని చేసి పెడుతుంది. ఆవల్ల మిల్లు ప్రక్కన గుడి సెల్లో వుంటున్నారు వాళ్లు. మనిషి నిజంగా దేవతలాంటిదినాయనా.." అంది మామ్మగారు. నేను విషయాన్ని అంతటితో వదలదలచలేదు. అందుకే మరొక సందేహం వెలిబుచ్చాను.

"అయితే వాళ్ళచెల్లి ఇక్కడెందు కుండటనె?"

"దాని మొగుడు పనిపోయినాడట. అందుకని



లచ్చిమగాడి దాన్ని కూడా పెళ్ళి చేసుకున్నాట్ట. మనిషేమీ బాగుండదు. మెల్లకన్ను. పై పెచ్చు అచ్చంటే దానికి తగని అసూయ. మొగుడు మిల్లునుంచి రాగానే దానిమీద బొలెడు చాడీలు చెబుతుంది. వాడుకూడా వట్టప్పుడైతే లచ్చిసేమీ అనడుగాని కాస్త తాగొస్తే మాత్రం చావబాత్తాడు. తగిలేదెక్కడో తప్పేదెక్కడో కూడా చూడడు. రెండుమూడుసార్లు ఆబాధ పడలేక మాయింటి క్కూడా పారిపోయొచ్చింది. కాని పుళ్ళా ప్రొద్దు న్నలేచి వెళ్ళక మానదు. పైగా వాళ్ళమామ చాలా మంచోడని వాదిస్తుంటి. చెల్లెలిక్కూడా విస్పతనమని జాలిపడుతుంది. నాకు మాత్రం లచ్చిని చూస్తే హృదయం కరిగిపోతుంది. అంతమంచి పిల్లలసలు ఈరోజుల్లో మచ్చు క్కూడా కన్పించరు బాబూ—!"

మామ్మగారి మాటలు వింటే నాహృదయం బరు వయింది. వాడివల్ల లచ్చికి కష్టమేగాని సుఖముండ దని నేనేనాడో అనుకున్నాను. అదే నిజమైంది.

కాని లచ్చిలో ఇంతటి వుత్కృష్ట వ్యక్తిత్వం వుందని మాత్రం నేను కనుక్కోలేదు.. ప్రతిసారి నాఆలోచనలు తల్లక్రిందులు కావటంతో అసలు జీవితాన్ని గురించి నాకేమీ తెలియదేమోనని పించింది.

అంతటి యమయాతన అనుభవిస్తూ కూడ ఆభర్తతో సంతోషంగా ఎలా కాపురం చెయ్య గల్గుతోందో నాకర్థం కావటం లేదు. తన భర్త తీసుకొచ్చిన పరాయి స్త్రీని తన స్వంత చెల్లెలుగా చూసుకొని అందులోనూ ఆమె అసూయకు ప్రతి ఫలంగా ప్రేమనెలా పంచిపెడుతోందో నాకెంత ఆలోచించినా అర్థం కావటం లేదు.

లచ్చి ఒక తక్కువ కులంలో పుట్టిన సామాన్య పిల్లెపడుచంటే నమ్మేదెలాగు?

ఆంజనేయులు దగ్గర మామ్మదగ్గరా శెలవు తీసుకొని బసకు బయలు దేరాను. లచ్చిని గురించిన ఆలోచనలే మెదడులో సుళ్ళు తిరుగుతున్నాయి. లచ్చి నవ్వుతూ మెరుస్తున్న కళ్ళు నాకళ్ళలో మెదుల్తున్నాయి. 'అబ్బాయిగోరూ'అన్న ఆమె

# లచ్చి

పిలుపు నాహృదయాన్ని జోకొడుతుంది. ఆరాత్రి పుస్తకం విప్పితే లచ్చి ప్రత్యక్షమైంది.మూశేసి పడుకున్నాను.

*   *   *

ఆరునెలలు కాలగర్భంలో కలసి పోయాయి. ఎన్నో పరిణామాలు జరిగాయి. లచ్చిజీవితంలో కూడా ఒకగొప్పమార్పువచ్చింది. కాని ఆమార్పు ఆమె హృదయంలో మాత్రం రాలేదు.

అది నాజీవితంలో మరచి పోలేని ఒక మహ త్తర సంఘటన. మానవత్వం మీద నాకు తరగని విశ్వాసాన్ని ప్రసాదించిందా సంఘటన. ఆనాడే కాదు. ఈనాటికీ ఆమహాశక్తికి నేను మనసులోనే జోహారు లర్పిస్తుంటాను.

ఉదయం ఏడున్నర, ఎనిమిది గంటలవుతుంది. మాకు పరీక్షలు కావటాన ప్రిపరేషన్ శలవలిచ్చారు. రాత్రి చాలాసేపుచదివాను. అందుచేత లేచేటప్పటికి చాలా ప్రొద్దెక్కింది. హడావుడిగా ముఖం కడు క్కొని రూముకు తాళమేసి హొటలుకు బయలు దేరాను.

ఎదురుగా నాలుగడుగుల్లో లచ్చి వస్తోంది. ఆగిపోయ్యాను. లచ్చి దగ్గరకొచ్చి నిలబడింది.

మనిషి మరి కాస్త చిక్కినట్లుంది. ఇదివరకటి చిలిపితనం పోయి ముఖంలో గాంభీర్యంకొట్టవచ్చి నట్లు కన్పిస్తోంది. మాట్లాడకుండా నిలబడింది. లచ్చి.

"ఏమి లచ్చీ—!" అన్నాను.

"ఎల్లిపోతున్నామండీ......."

"ఎందాకట?"


"పుట్టినూరే పోతుండాం........"

"మీమామ ఫ్యాక్టరీలో పని మానేశాడా?"

నిముషం సేపు లచ్చి మాట్లాడలేదు. విషయం అర్థం కాక ఆమె ముఖంలోకి మాచాన్నేను.

"మామ వెళ్ళిపోయాడుండీ"

"ఎక్కడికి"? నాగొంతులో ఆతురత ధ్వనిం చింది.




"అదే తెలియదుండీ. నాలుగు నెల్లయింది."

మరోసారి భార్యనొదిలి వెళ్ళిపోయాడన్నమాట లచ్చి మగడు. మరైతే ఈరెండు నెలలూ ఆమె ఒక్కడేం చేస్తున్నట్లు?

లచ్చి వెనుతిరిగి నడవ సాగింది. నేనుకూడా అడుగువేస్తున్నాను. ఎవరినోటంటా మాట రావటం లేదు. ఆమగణ్ణికట్టుకొని లచ్చి జీవితంలో అనుభ వించిందేమిటో నాకెంత యోచించినా అర్థం కావటం లేదు. అయినా అతగాడంటే లచ్చికి పంచప్రాణాలూను. ఏజీవన మాధుర్యం ఆమెనలా కట్టి వడేస్తోందో అర్థం కాదు.

ఇద్దరమూ నడుస్తూ సిమెంటురోడ్డు కొచ్చాం.

"అబ్బాయిగోరూ .... బస్సు టేశను వరకూ రారా?" అందిలచ్చి. నేను మారుపలక్కుండా నడుస్తూనే వున్నాను. కిళ్ళీషాపులో రేడియో గురగుర లాడుతోంది. టాంగా సాయిబు ప్రక్కకు తప్పుకోమని అరుస్తున్నాడు. మవునంగానే బస్సు స్టాండు చేరుకున్నాను.

లచ్చి ఒకస్త్రీ ఒడిలోంచి పిల్లాణ్ణి తీసుకొని నాదగ్గరకొచ్చింది. ఆపాప ముఖంనిండా స్ఫోటకపు మచ్చలున్నాయి. ఎవరని కళ్ళతోనే ప్రశ్నించాను.

"మామామ ఎల్లిపోయాడబ్బాయిగోరూ...ఎందు కెళ్ళాడో తెలియదు. పనిమీద మరో వూరెళ్ళుం టాడను కున్నాను మొదట. కాని రెండు నెల్ల యినా తిరిగి రాలేదు."

క్షణకాలమాగింది లచ్చి. ఆమె అమాయక మైన చూపుల్లో విషాద ఛాయలు గోచరించాయి. నేను మారు పలుక లేదు. తిరిగి ఆమె చెప్పు కొచ్చింది.

"మొదట్లో పీడికి అమ్మవారు మాపింది. వారంరోజుల్లో కాస్త తగ్గుముఖం పట్టింది. కాని వాళ్ళమ్మకు.......అంటే మామతో ఈవూ రొచ్చినామెకు మసూచికం ఎక్కువగా కన్పించింది. ఆగుడిసెలో నానా నరక బాధలు అనుభవించాం. అప్పుడే మామ ఎటో వెళ్ళి పోయాడు. నెలరోజుల పాటు చెల్లెమ్మ పడ్డ యాతన నేను చెప్పలే నబ్బాయిగోరా! చివరికాదేముడు ప్రాణముంచి రెండు కళ్ళూ తీసుకు పోయాడు. ఇప్పుడునా రెండుకళ్ళూ వీళ్ళిద్దరే నబ్బాయిగోరూ. నాకు మాత్రం ఇంకెవరున్నారు.? మామ ఏనాటికైనా రాకపోతాడా అన్న ఆశమాత్రం మిగిలిందబ్బాయి గోరూ........"

నాగొంతు మూగ బోయింది. కళ్ళల్లో వూరు తున్న అశ్రుపుల్ని రుమాలుతో అద్దుకున్నాను.

"ఏమోనబ్బాయిగోరూ...! ఓపికున్నంత వట్టుకు దేవుడిచ్చిన రెక్కల్ని ముక్కలు చేసుకొని అయినా వీళ్ళను బ్రతికిస్తాను. వీళ్ళని నాచేతుల్లో ఎలావదిలి పోయాడో అలాగే మామచేతుల్లో పెట్ట గలిగితే అంతేచాలు......"

నామనస్సు మొద్దుబారింది. లచ్చి నాకెప్పటి కయినా అర్థమవుతుందా? ఆవ్యక్తిత్వాన్ని మరెక్క డయినా చూడగనలనా?

"మమ్మల్ని మరువకండబ్బాయిగోరూ"అం టోంది లచ్చి కదుల్తున్న బస్సులోంచి. దుమ్ము రేపుకుంటూ పోతున్న బస్సువైపే మాస్తూ నిలుచుండిపోయాను.